www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 26 సెప్టెంబర్ 2023
5
వైఎస్ఆర్

బాల్య వివాహాలను జీరో శాతానికి తీసుకురావాలి : కలెక్టర్

కడప : జిల్లాలో బాల్య వివాహాలను జీరో శాతానికి తీసుకురావాలని ఆ దిశగా బాల్య వివాహ నిరోధక కమిటీ సభ్యులు పటిష్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని బోర్డు మీటింగ్ హాలు నుంచి కలెక్టర్ వి.విజయ్ రామరాజు కడప నగర కమిషనర్ ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ లతో కలిసి అన్ని రెవెన్యూ డివిజన్ల అధికారులతో కలిసి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, బాల్య వివాహాలను అరికట్టడం, జగనన్న ఆరోగ్య సురక్ష, వైద్యం, విద్య, మహిళా శిశు అభివృద్ధి శాఖలలో పురోగతి, ఎన్నికల నిర్వహణ సన్నద్ధత, నాడు-నేడు పనుల నిర్వహణపై జిల్లా స్థాయి, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బాల్య వివాహాల నిరోధించే కార్యక్రమాన్ని గ్రామ స్థాయి నుండే పటిష్టంగా అమలు చేయాలన్నారు. 18 ఏళ్ళు పూర్తి కాకుండా వారికి పెళ్లిళ్లు చేయకుండా వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు.

అంగన్వాడీలపై నిర్బంధం తగదు

- కలెక్టరేట్ వద్ద ఆందోళన

ప్రజాశక్తి- కడప అర్బన్

రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం విజయవాడకు వెళ్లిన అంగన్వాడీలపై నిర్బంధం, అరెస్టు చేయడం తగదని సిఐటియు , ఎఐటియుసి నాయకులు అన్నారు. సోమవారం కలెక్టరేట్ వద్ద కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శులు బి. మనోహర్, నాగసుబ్బారెడ్డి మాట్లాడుతూ సిఎం జగన్ పోలీసుల ద్వారా అంగన్వాడీ వర్కర్లకు నోటీసులు ఇచ్చి, బెదిరించి, అరెస్టు చేయడం దుర్మార్గమని తెలిపారు. అధికారం రాకముందు ఒక మాట, వచ్చిన తరువాత మరో మాట మాట్లాడడం దారుణమని పేర్కొన్నారు. తెలంగాణ కంటే ఒకవేయి ఎక్కువ ఇస్తామని చెప్పి ప్రస్తుతం అంగన్వాడీలకు రూ. 2వేలు తక్కువ ఇస్తున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళన చేస్తున్న వారిని దుర్మార్గంగా అరెస్టు చేయడం ఘోరమని చెప్పారు. అంగన్వాడీలకు పనికి తగ్గ సమాన వేతనం ఇచ్చి కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. యాప్‌ల పేరుతో పనిభారాన్ని గురి చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అంగన్వాడీ వర్కర్ల సమస్యల తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. నిరసనలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కె. శ్రీనివాసులు రెడ్డి, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య, ఎఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి మద్దిలేటి, ఎఐటియు సి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ బాదుల్లా, ఉదయ్, పవన్, పద్మా దీప, సునీత యశోద, శాంతి వెంగమాంబా, సుకుమారి, లక్ష్మీదేవి, జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్స్, లీడర్స్, కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు(పుట్టపర్తి సర్కిల్) :** అంగన్వాడీల అక్రమ అరెస్టులను నిరసిస్తూ సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ ఆందోళన చేపట్టారు. కార్యక్రమంలో అంగన్వాడీ లీడర్లు సుబ్బలక్ష్మి, సునీత, నాగలక్ష్మి, రాజీ, సువార్తమ్మ, నాగవేణి, నాగేశ్వరి, రామసుబ్బమ్మ అంగన్వాడీ వర్కర్లు ఆయాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ఆందోళన చేస్తున్న అంగన్వాడీలు

నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

ఉద్రిక్తం

- నాయకులు అరెస్టు..
  పోలీసుస్టేషన్‌కు తరలింపు
- ఒపిఎస్‌ను అమలు చేయకపోతే
  ప్రభుత్వ అధ్యాయం ముగుస్తుంది

ప్రజాశక్తి - కడప అర్బన్

ఉద్యోగ, ఉపాధ్యాయులకు శాపంగా మారిన జిపిఎస్‌ను రాష్ట్ర ప్రభుత్వం మంత్రి మండలి తీర్మానం చేయడాన్ని నిరసిస్తూ సోమవారం ఫ్యాప్టో నాయకులు నిర్వహించిన కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తంగా మారింది. ముట్టడి సందర్భంగా ఉదయం నుంచే పోలీసులు కలెక్టరేట్ ప్రాంతంలో బారికేడ్లు ఏర్పాటు చేశారు. డిఎస్‌పి షరీఫ్, సిఐ నాగరాజు, ఎస్ఐ సయ్యద్ హాసన్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఫ్యాప్టో నాయకులు బారికేడ్లను తోసుకుని ముందుకు వెళ్లే ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకోవడంతో కొద్దిసేపు ఉద్రిక్తతకు దారి తీసింది. పోలీసులు ఫ్యాప్టో జిల్లా చైర్మన్ మాదన విజయకుమార్, ట్రెజరర్ వై. వెంకటసుబ్బయ్య, ఎపిటిఎఫ్ (257) రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ. శ్యాంసుందర్‌రెడ్డి, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్‌బాబు, ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు పి. రమణారెడ్డి, ఎస్‌టియు జిల్లా నాయకులు పుల్లయ్యను అరెస్టు చేసి వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని నాయకులతోపాటు, ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున నినాదాలు చేపట్టారు. అంతకు ముందు ఫ్యాప్టో జిల్లా చైర్మన్ మాదన విజయకుమార్ మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయకపోతే ఈ ప్రభుత్వ అధ్యాయం కూడా ముగుస్తుందని హెచ్చరించారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఒపిఎస్ ముగిసిన అధ్యాయమని ప్రకటించడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. మూడున్నర లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయుల జీవన్మరణ సమస్య అయిన పాత పెన్షన్ విధానం పట్ల మంత్రి నిర్లక్ష్యంగా మాట్లాడటం సరికాదని పేర్కొన్నారు. మాట తప్పను, మడమ తిప్పను, విశ్వసనీయత కోల్పోతే పదవిలో కొనసాగను అని పదేపదే వల్లె వేసిన సిఎం చేస్తున్నదేమిటని ప్రశ్నించారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆకాంక్షలకు భిన్నంగా ఉన్న జిపిఎస్ విధానాన్ని అంగీ కరించే ప్రశ్నే లేదన్నారు. ఎపిటిఎఫ్ (257) రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.శ్యామ్ సుం దర్ రెడ్డి, ఫోర్టో రాష్ట్ర సెక్రెటరీ జనరల్ అంకాల్ కొండయ్య, ఫ్యాప్టో ట్రెజరర్ వై.వెం కటసుబ్బయ్య, ఏపీ సిపిఎస్ ఈఏ రాష్ట్ర నాయకులు యస్. ఆర్.వి.జనార్ధన్ రెడ్డి, ఏపీటీఎఫ్ (1938) రాష్ట్ర కౌన్సిలర్ ఆర్.అబ్దుల్లా మాట్లాడుతూ సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగ, ఉపాధ్యాయులు ఉద్యమాలు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం జిపిఎస్ విధానాన్ని అమలు చేస్తామని ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. సిపిఎస్‌కు జిపిఎస్ ప్రతిరూపమే తప్ప వేరొకటి కాదన్నారు. ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ లేని పాత పెన్షన్ విధానానమే తమకు కావాలని డిమాండ్ చేశారు. ఆందోళనలపై, ఉద్యమాలపై ఉక్కు పాదం మోపుతోందని ఆరోపి ంచారు. సాధారణ ధర్నాలకు సైతం పోలీసులు ఇళ్లకు వచ్చి నోటీసులు ఇవ్వటం ఏంటని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య దేశంలో నిరసన తెలియజేసే హక్కును కాలరాయడం తగదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ ప్రభుత్వానికి తగు బుద్ధి చెప్పే విధంగా కార్యాచరణ తీసుకుంటామని వారు హెచ్చరించారు. ఫ్యాప్టో చేపట్టిన ధర్నాలో ఫోర్టో, ఏపి సిపిఎస్ ఈఏ, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ఏపి సిపిఎస్ యూఎస్ సంఘాలు పాల్గొని తమ పూర్తి మద్దతును తెలియజేశాయి. కార్యక్రమంలో యుటిఎఫ్, ఎస్టీయూ, ఏపీటీఎఫ్ (257), ఏపీటీఎఫ్ (1938), బిటిఏ, రూట, హెచ్‌ఎంఏ, ఎస్ఎల్టీఏ, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం, ఏపీ సిపిఎస్ ఈఏ, ఏపీ సిపిఎస్ యూఎస్ సంఘాల నాయకులు నాగరాజు, వై.రవికుమార్, కె.నరసింహారావు, సంగమేశ్వర్ రెడ్డి, బి.కె.సురేష్, ఈ.ఈశ్వరయ్య, కె.రమేష్ యాదవ్, భోగా గంగాధర్, బి.రామగోపాల్ రెడ్డి, ఖాదర్ బాషా, కొండారెడ్డి, పుల్లయ్య, హిఫాజుతుల్లా, చెన్నకేశవులు, పాలకొండయ్య, సర్తాజ్ హుస్సేన్, రవి శంకర్ రెడ్డి, కె.గంగయ్య పాల్గొన్నారు.

వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫ్యాప్టో నాయకులు

భూ కుంభకోణాలపై విచారించాలి : మాజీ ఎమ్మెల్సీ

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

భూ కుంభకోణాలకు బాధ్యులైన రెవెన్యూ అధికారుల పై సమగ్ర విచారణ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. సోమవారం టిడిపి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూ అక్రమాలు కేవలం అధికార పార్టీ నాయకుల అండతోనే చేశారన్నారు. ప్రభుత్వం వచ్చి 25 ఏళ్ళు అయ్యిందంటే కలెక్టర్ ద్వారా ఎన్ఒసి తీసుకుని రిజిస్టర్ చేయించుకుని క్రయవిక్రయాలు చేసుకొన్నారు, కానీ అలా చేయకుండా రెవెన్యూ అధికారుల అవినీతి పాల్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. నిజమైన అర్హులు ఎన్ఒసికి దరఖాస్తు చేసుకుంటే కుంటి సాకులు చెప్పి తిరస్కరించారని అన్నారు. ఇప్పటికే వందల మంది తమ స్థలాన్ని ఆక్రమించుకున్నారని ఫిర్యాదు చేస్తున్నారని తెలిపారు. రెవెన్యూ అధికారులు ఇప్పటికైనా ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి జిఒ కింద అర్హత ఉన్న భూములను గుర్తించి, వారి జాబితాను తయారు చేసి ప్రతి గ్రామంలో ప్రకటించాలని డిమాండ్ చేశారు. 2024 లో తెదేపా అధికారం లోకి వస్తే 2019 లో ఏవిధంగా భూ రికార్డులున్నాయో స్టేటస్ కో ఉంచి సిబిఐ విచారణ చేయించి రికార్డులన్నింటినీ సరిదిద్దుతామని చెప్పారు. అసెంబ్లీలో కూడా భూ అవకతవకలు జరిగాయని తెలిపారు. వైసిపి నాయకుడు దొండ్లవాగు గ్రామం వద్ద గుట్టను చదును చేసి వందల ఎకరాలు స్వాధీనం చేసుకున్నారని ఆరోపించారు. వేంపల్లె ,చక్రాయపేట, లింగాల, ఇలా ప్రతిమండలంలోనూ వైసిపి నాయకులు గుట్టలు చదును చేసి ఆక్రమించారని విమర్శించారు. ఆక్రమించిన గుట్టలను టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే స్వాధీనం చేసుకుని ఆయా గ్రామ పరిధిలోని పేదలకు పంపిణీ చేస్తామని చెప్పారు. చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యం లా బయటకి వస్తారని చెప్పారు. బుధవారం నుంచి ఇంటింటికి వెళ్లి చంద్ర బాబు అక్రమ అరెస్ట్ పై ప్రజలకు వివరించి కర పత్రాలు పంపిణీ చేస్తామని తెలిపారు. పులివెందులలో మళ్ళీ రిలే నిరాహారదీక్షలు కొనసాగిస్తాం అని అన్నారు కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, నాయకులు ఉన్నారు

మీడియాతో మాట్లాడుతున్న బిటెక్ రవి

పేదలకు భూ పంపిణీ చేయాలి : వ్య.కా.స

పోరుమామిళ్ల టౌన్ : మండలంలోని భూమిలేని పేదలను గుర్తించి అసైన్‌మెంట్ కమిటీ ద్వారా భూ పంపిణీ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం పోరుమామిళ్ల మండల కార్యదర్శి నాగ దాసరి వీరయ్య డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఆవరణంలో ఆయన అక్కల్‌రెడ్డి పల్లె,నాగలకుంట్ల గ్రామాలకు చెందిన నిరుపేద దళిత, మైనారిటీలతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామ సభల ద్వారా భూ పంపిణీ చేపట్టాలని గ్రామస్తులు పలుమార్లు కలెక్టర్, ఆర్‌డిఒ, తహశీల్దార్లకు వినతి పత్రాలు సమర్పించినా భూ పంపిణీ చేయలేదని వాపోయారు. అక్కల్‌రెడ్డిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న సర్వే నెంబరు 1548 లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిని నిరుపేదలు పంపిణీ చేయాలని కోరారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో అక్కల్‌రెడ్డి పల్లె, సంచర్ల పంచాయతీ పరిధిలోని దళితులు, మైనారిటీలు పాల్గొన్నారు. **కరువు ప్రాంతంగా ప్రకటించాలి**

కలసపాడు : పదేళ్లుగా ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది ఖరీఫ్‌లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని, మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు ప్రవీణ్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు హుసేన్ పీడీ డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేశారు అనంతరం తహశీల్దార్‌కు గారికి వినతిపత్రం ఇవ్వటానికి వెళితే అధికారులు ఏ ఒక్కరూ లేకపోవడంతో, వినతి పత్రాన్ని డోర్‌కు అంటించి వచ్చారు. **పంట నష్టపరిహారం అందించాలి**

ఒంటిమిట్ట : ఖరీఫ్‌లో వర్షాభావం కారణంగా ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి కె. నరసయ్య, రైతు సంఘం నాయకులు పి. పుల్లయ్య, సాంబయ్య డిమాండ్ చేశారు. సోమవారం డిప్యూటీ తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నష్టపోయిన రైతులకు స్కేల్‌ఆఫ్‌ఫైనాన్స్ ప్రకారం పరిహారం ఇవ్వాలన్నారు. రబీ లో పంట వేసేందుకు 90 శాతం సబ్సిడీతో రైతులకు ప్రభుత్వం విత్తనాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో రైతులు శివ ప్రసాద్ గంగయ్య వెంకటరమణ పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి దిశానిర్దేశం : కాంగ్రెస్

కడప : 2024లో నిర్వహించబోయే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులను సంసిద్ధం చేసేందుకు, పార్టీని బలోపేతం చేసేందుకు పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం ఇచ్చేందుకు ఈనెల 26న తేదీన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు కడప జిల్లాకు రానున్నట్లు కాంగ్రెస్ నగర అధ్యక్షులు వై. విష్ణు ప్రీతం రెడ్డి తెలిపారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ రాయలసీమ జిల్లాల ఇన్‌ఛార్జి జంగా గౌతమ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్, నర్రెడ్డి తులసి రెడ్డి హాజరవుతారని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అసెంబ్లీ కన్వీనర్లు, కమిటీ సభ్యులను ఉద్దేశించి వారు మాట్లాడతారని తెలిపారు. విలేకరుల సమావేశంలో కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య, హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు పాలగిరి శివ, చంద్ర, కార్మిక విభాగం కమలాపురం అసెంబ్లీ అధ్యక్షుడు అశోక్ రావు పాల్గొన్నారు.

విభజన హామీలపై మాట్లాడాలి

కడప : రాష్ట్ర వ్యాప్తంగా విభజన హామీల ను అమలు చేయాలని పార్లమెంట్‌లో బిజెపి ప్రభుత్వంపై గట్టిగా వైసిపి ఎంపీలు మాట్లాడాలని ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ళ బాబు అన్నారు. సోమవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా, కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ, రిమ్స్ హాస్పిటల్‌ను స్విమ్స్ తరహాలో అభివృద్ధి చేయడం, గుంతకల్లు లో రైల్వే జోన్, అనంతపురంలో సెంట్రల్ యూనివర్సిటీ ఇలాంటివన్నీ కూడా అటు బిజెపి, వైసిపి నెరవేర్చకుండా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తీరని అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వైసిపి ప్రభుత్వం కేంద్రం మెడలు వంచి విభజన హామీల అమలు చేయాలని గట్టిగా పట్టు పట్టాలన్నారు. సమావేశంలో ఎన్ ఎస్ యు ఐ నగర అధ్యక్షులు శ్రీ హరి, ఫరూక్ పాల్గొన్నారు.

ఘనంగా వినాయక నిమజ్జనం

కడప : నగరంలోని ఎర్రముక్కపల్లి కొత్త శివాలయం వీధిలో కన్నా కాంపౌండ్ ఆవరణంలో శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవాలు పురస్కరించుకొని ఘనంగా వినాయక నిమజ్జన కార్యక్రమం ఎర్రబోయిన రమాదేవి, ఎర్రబోయిన గణేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం చేశారు. కార్యక్రమంలో ఎస్. బాల సుబ్రహ్మణ్యం (చిన్ని), ఎస్. సాయి శిల్ప, జి. జగన్, జి. బిందు, డి. నవీన్ కుమార్, డి.సాయి యస్.యువరాణి , యస్. శ్రావణి, జి.రాఘవ, ఎర్రబోయిన సుబ్బరాయుడు, ఎర్రబోయిన సాయిబాబా, ఎర్రబోయిన శ్రీనివాసులు, ఎర్రబోయిన నాగ లక్ష్మమ్మ, ఎర్రబోయిన లక్ష్మి, నాగ, స్వాతి, శేఖర్, స్రవంతి, విష్ణు లడ్డు, టేకూరి వేదవతి ,టేకూరి వాసవి లత, సావిత్రి ,సర్వతి.అరుణ, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, మహిళలు పాల్గొన్నారు.

వినాయక నిమజ్జనంలో స్థానికులు

ప్రాథమిక హక్కుల్ని కాలరాస్తున్న ప్రభుత్వం

బద్వేలు : రాష్ట్ర ప్రభుత్వం ప్రజల హక్కుల్ని కాలరాస్తోందని సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు చాంద్‌బాషా, సిపిఐ సహాయ కార్యదర్శి నరసింహ పేర్కొన్నారు. సోమవారం సిపిఎం కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబు పాలనపై రంధ్రాన్వేషణ చేస్తున్న వైసిపి ప్రభుత్వం ప్రజా ప్రాతినిథ్య చట్టాన్ని ఉల్లంఘించి ప్రతిపక్ష నాయకుడిని అరెస్టు చేసిన విధానం సరైందని కాదన్నారు. రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీల పెంపులో అసలు కన్నా కొస చాలా ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితుల నెలకొన్నాయని, జిల్లాలో ఇప్పటికే రైతులు ఖరీఫ్ పంట నష్టపోయారని వాపోయారు. కౌలు రైతులను జగన్ సర్కారు పట్టించుకోవడం లేదని చెప్పారు. సమావేశంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు గిలక రాజు, ఎఐటియుసి పట్టణ కార్యదర్శి నాగేష్, సిపిఎం నాయకులు సుబ్బరాయుడు, బాబయ్య పాల్గొన్నారు.

జాతీయ స్థాయి చెస్ పోటీల్లో క్రీడాకారుల ప్రతిభ

కడప : నెల్లూరు నగరంలో వై.వి రమణ రెడ్డి మెమోరియల్ జాతీయస్థాయి ఓపెన్ ప్రైజ్ మనీ చెస్ టోర్నమెంట్‌లో వైఎస్ఆర్ జిల్లా క్రీడాకారులు జాతీయ స్థాయి బహుమతులు గెలుపొందినట్లు జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి అనీస్ దర్బారి తెలిపారు. ఈ నెల 24న జరిగిన జాతీయ స్థాయి చదరంగ పోటీలలో వివిధ రాష్ట్రాల నుండి 341 మంది చదరంగ క్రీడాకారులు పాల్గొన్నారని పేర్కొన్నారు. ప్రొద్దుటూరుకు చెందిన రేటెడ్ క్రీడాకారిని సజోత్సన్న ఏడు రౌండ్లకు గాను ఐదు పాయింట్లు చేసి అండర్ - 13 బాలికల విభాగంలో మొదటి స్థానం సాధించిందని చెప్పారు. . రెండవ స్థానాన్ని కడపకు చెందిన జ్యోతి స్పందన నాలుగు పాయింట్లు సాధించింది దక్కించుకుందని తెలిపారు. అండర్ -11 బాలికల విభాగంలో కడపకు చెందిన చిన్మయి నాలుగు పాయింట్లు రెండవ స్థానంలో నిలిచిందన్నారు అండర్ 11 బాలుర విభాగంలో కడపకు చెందిన ప్రదీప్ చంద్ర నాలుగవ స్థానంలో నిలిచాడన్నారు. కడపకి చెందిన చిన్నారి అమీనా అండర్ సెవెన్ బాలికల విభాగంలో నాలుగవ స్థానంలో నిలిచిందని చెప్పారు.

కడప జిల్లా అందమైన పర్యాటక ప్రాంతం

కడప : కడప జిల్లా అందమైన పర్యాటక ప్రాంతమని కడప నగరంలో ఎంతో చారిత్రకమైన అమీన్ దర్గా, దేవుని కడప, మరియాపురం చర్చిలున్నాయని ఎస్‌కెఆర్ అండ్ ఎస్‌కెఆర్ మహిళా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. వి సలీం బాషా అన్నారు. ఈనెల 27న ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా రాయల్ రషీద్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తయారుచేసిన పర్యాటక బ్యానర్‌ను సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాయల్ రక్షిత అసోసియేషన్ అధ్యక్షులు అబ్దుల్ రాయల్ కరీముల్లా, కళాశాల యువ టూరిజం క్లబ్ కో-ఆర్డినేటర్లు. ఎం గురు మోహన్ రెడ్డి, నాగమణి, ఎన్ఎస్ఎస్. డాక్టర్ విజయలక్ష్మి, సబ్జీ దేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

8 వికెట్ల తేడాతో రెస్ట్ ఆఫ్ సౌత్ జోన్ జట్టు విజయం

కడప : జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్‌సి అండర్ - 23 మెన్ ఇంటర్ జోనల్ వన్డే క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా సోమవారం కెఒఆర్ఎం క్రికెట్ మైదానంలో జరిగిన మ్యాచ్‌లో విజయనగరం జట్టుపై 8 వికెట్ల తేడాతో రెస్ట్ ఆఫ్ సౌత్ జోన్ జట్టు ఘన విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన విజయనగరం జట్టు 32.2 ఓవర్లలో 160 పరుగులకు ఆల్ అవుట్ అయింది. ఆ జట్టులోని పృథ్వీ రాజ్ 31 పరుగులు చేశాడు. రెస్ట్ ఆఫ్ సౌత్ జోన్ జట్టులోని సంతోష్ కుమార్ 2, చెన్నారెడ్డి 2, అనిల్ కుమార్ 2, ఇస్మాయిల్ 2 వికెట్లు తీసుకున్నారు. అనంతరం 161 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన రెస్ట్ ఆఫ్ సౌత్ జోన్ జట్టు 21.5 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 164 పరుగులు చేసి 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. **42 పరుగుల తేడాతో విజయం సాధించిన నెల్లూరు జట్టు** వైఎస్ రాజారెడ్డి ఏసిఏ స్టేడియంలో నిర్వహించిన వేరొక మ్యాచ్‌లో నెల్లూరు జట్టుకు చెందిన నిఖిలేశ్వర్ రెడ్డి, రేవంత్ రెడ్డి ఇద్దరు సెంచరీలు చేయడంతో నెల్లూరు జట్టు 42 పరుగుల తేడాతో కృష్ణ జట్టుపై ఘనవిజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన నెల్లూరు జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 323 పరుగులు చేసింది. ఆ జట్టులోని కె. నిఖిలేశ్వర్ రెడ్డి 113 పరుగులు (సెంచరీ), కే. రేవంత్ రెడ్డి 105 పరుగులు (సెంచరీ)చేశారు. ఎస్. డి. ఫర్హాద్ కాద్రి 62 పరుగులు చేశాడు. కృష్ణ జట్టులోని బ్రహ్మ తేజ 1, మానస్1 వికెట్ తీసుకున్నారు. అనంతరం 324 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ కు దిగిన కృష్ణ జట్టు 47.5 ఓవర్లలో 281 పరుగులకు ఆల్ అవుట్ అయి ఓటమి చెందింది.

చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయండి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - కడప అర్బన్

విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఈ నెల 26న భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో నిర్వహించనున్న చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గండి సునీల్ కుమార్ సగిలి రాజేంద్ర ప్రసాద్ పిలుపునిచ్చారు. సోమవారం బాలాజీనగర్ యూత్ హాస్టల్ లో విద్యార్థులతో కలిసి చలో కలెక్టరేట్ పోస్టర్ ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, అమ్మ ఒడి బకాయిలు విడుదల చేయాలని పేర్కొన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ ఛార్జీలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్ చదువుకునే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ప్రభుత్వమే ఉచితంగా అందించాలని, మధ్యాహన భోజన పథకాన్ని కొనసాగించాలని, పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేసే జిఒ నంబర్ 77 రద్దు చేయాలని, నూతన జాతీయ విద్యావిధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సురేష్, మనోజ్, నాయకులు సురేంద్ర, పవన్, విజయ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

జిల్లా బాస్కెట్ బాల్ జట్టుకు కెఎస్‌ఆర్ఎం విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి - కడప అర్బన్

పశ్చిమ గోదావరి జిలా (మార్టేరు)లో ఈ నెల 29 నుంచి అక్టోబర్ 02 వరకు నిర్వహించబోయే 9 వ ఛాంపియన్ షిప్ బాస్కెట్ బాల్ పోటీలకు జిల్లా బాస్కెట్ బాల్ క్రీడా ప్రాంగణంలో ఎంపికలు నిర్వహించారు. వైఎస్అర్ జిల్లా జట్టు తరపున తమ కళాశాలలో బిటెక్ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఈడిగ సూర్య ప్రకాష్ (సి.ఎస్.ఈ), గరిగేని హరి కృష్ణ (ఈ. ఈ.ఈ) ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. ఎస్ ఎస్ మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలమేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) ఎంపికైన విద్యార్థులను అభినందించారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పి.ప్రేమ్ కుమార్,ఫిజికల్ డైరెక్టర్ వంశీ నాయక్, నారాయణ పాల్గొన్నారు.



ఎంపికైన విద్యార్థులతో సిబ్బంది

జడ్‌పి చైర్మన్ 'ఆకేపాటి'కి అభినందనలు

కడప సిటీ : ఉమ్మడి వైఎస్ఆర్ జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్‌గా ప్రమాణం స్వీకారం చేసి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం ఆకేపాటి అమర్‌నాథరెడ్డికి పలువురు అభినందనలు తెలియజేశారు. జడ్‌పి సిబ్బంది సమావేశ మందిరంలో కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జడ్‌పి చైర్మన్ మాట్లాడుతూ రెండేళ్ల కాలంలో తనకు అన్ని విధాలా సహకరించి పాలన సజావుగా సాగడానికి దోహదపడిన ప్రతి ఒక్క ఉద్యోగికీ ఆయన కృతజ్ఞతలు తెలిజేశారు. కార్యక్రమంలో జడ్‌పి సిఇఒ సుధాకర్ రెడ్డి, డిప్యూటీ సిఇ, ఎంపిపిలు, మల్లేశ్వరెడ్డి, శివారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఆన్‌లైన్ సర్వీసింగ్ ప్రారంభం

ప్రజాశక్తి - కడప అర్బన్

మన డెలివరీ, ఆన్‌లైన్ సర్వీస్‌ను సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్, డాక్టర్ సోహెల్ అహ్మద్ ప్రారంభించారు. సోమవారం యువకులు షకీల్ అహ్మద్, అజ్మాల్ షఫీక్, అసిఫ్ అహ్మద్ నూతన ఆఫీస్ కు రిబ్బన్ కట్ చేసి ఆశీర్వదించారు. సర్వీస్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆన్‌లైన్ సర్వీస్‌ను ప్రారంభిస్తున్న సలావుద్దీన్

మహాధర్నా పోస్టర్లు ఆవిష్కరణ

ప్రజాశక్తి - కడప అర్బన్

దళితులపై దాడులు, అత్యాచారాలు అరికట్టాలని సామాజిక న్యాయం కోసం ఈనెల 29 విజయవాడలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే మహా ధర్నాను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి. శివకుమార్, వి. అన్వేష్ తెలిపారు. సోమవారం సిఐటియు జిల్లా కార్యాలయం వద్ద మహా ధర్నా పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టిటి సబ్‌ప్లాన్ నిధులు కేటాయించి సమగ్రంగా చట్టాన్ని అమలు చేయాలన్నారు. కోనేరు రంగారావు భూ కమిటీ, జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారసులు అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అసైన్డ్ ఆర్డినెన్స్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు డి. వెంకటేష్, ఎస్. వీరయ్య, కె. నర్సయ్య పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న కెవిపిఎస్, వ్య.కా.స నాయకులు

ఎంపిడిఒగా సుబ్రహ్మణ్యంశర్మ

ప్రజాశక్తి-చెన్నూరు

మండలం అభివృద్ధి అధి. కారిగా డి.సుబ్రహ్మణ్యం శర్మ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న జాన్ వెస్లీ అనారోగ్య కారణంగా సెలవులపై వెళ్లడంతో చెన్నూల ఇఒపిఆర్‌డిగా పనిచే స్తున్న సురేష్ బాబును తాత్కాలికంగా బాధ్యతలు నిర్వహిం చేవారు. పూర్తిస్థాయిలో డి. సుబ్రహ్మణ్యం శర్మ బాధ్యతలు చేపట్టారు. ఆయన్ను ఎంపిపి చీర్ల సురేష్‌యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. మండల సమస్యపై చర్చించారు.

ఎంపిడిఒను కలిసిన ఎంపిపి

దేశభక్తిని పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి- కడప అర్బన్

దేశభక్తిని పెంపొందించుకోవాలని సూచించిన గొప్ప వ్యక్తి దీన్ దయాల్ ఉపాధ్యాయ్ అని నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఇంతియాజ్ అహ్మద్ అన్నారు. సోమవారం దీన్ దయాల్ జయంతి సందర్భంగా కడపలోని నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్‌లో డీడీయూ జీకేవై పథకంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులతో కలిసి ఆయన నివాళి అర్పించారు. దీన్ దయాల్ ఉపాధ్యాయ పేరుతో నడుస్తున్న ఈ పథకం ద్వారా తమ లాంటి విద్యార్థులు ఎంతో మంది స్కిల్స్ నేర్చుకుని ఉద్యోగాలు సాధించారన్నారు. స్వదేశీ ఉత్పత్తుల సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం ద్వారానే దేశ ఆర్థిక అభివృద్ధి జరుగుతుందని భావించిన వ్యక్తి అని ఆయనను కొనియాడారు. దీన్ దయాల్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు సుబ్బరామిరెడ్డి, వారిస్ పాల్గొన్నారు.

దీన్‌దయాల్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఇంతియాజ్

మానవ అక్రమ రవాణాపై అవగాహన అవసరం

కడప : మానవ అక్రమ రవాణా, మహిళల అక్రమ రవాణాపై ప్రతి ఒక్కరికీ అవసగాహన అవసరమని కడప ప్రభుత్వ పురుషుల కళాశాల(స్వయం ప్రతిపత్తి) ప్రిన్సిపల్ డాక్టర్ జి. రవీంద్రనాథ్ అన్నారు. సోమవారం ప్రభుత్వ పురుషుల కళాశాలలో ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి, ఫిజికల్ ఎడ్యుకేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం పెడల్ క్యాంప్ ఫర్ ఫ్రీడమ్ - 2023 అనే కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థులకు లింగ అసమానతలు, మహిళల అక్రమ రవాణా, కౌమారదశపై అవగాహన, లింగ సమానత్వం అనే అంశాల పట్ల రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ కళాశాలల విద్యార్థుల చేత వివిధ రకాల అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు.

విగ్రహం వద్ద వరదారెడ్డి, గుర్రప్ప, యూత్

ఘనంగా వినాయకుడి నిమజ్జనం

ప్రజాశక్తి - ముద్దనూరు

వినాయక చవితి పర్వదినం సందర్భంగా స్థానిక కొత్తకోట్ల వీధిలో ఎన్ఎఆర్ యూత్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని విగ్రహం వద్ద సోమవారం మాజీ ఎంపిటిసి, ఎన్ఎఆర్ ట్రాన్స్‌పోర్టు అధినేత వరదారెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా మాజీ సర్పంచ్ నాగ మల్లమ్మ, నాయీ బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు గుర్రప్ప, ముద్దనూరు ఉప సర్పంచ్ వీరాంజనేయరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఘనంగా గ్రామోత్సవం, నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు బాల మునిస్వామిరెడ్డి, పుల్లయ్య యాదవ్, కమిటీ సభ్యులు రమేష్, సుబ్బారెడ్డి, రాజశేఖర్, రామాంజనేయులు, కిరణ్, నరసింహులు, శేఖర్, గఫూర్, నాగరాజు, ప్రజలు పాల్గొన్నారు.

సమ్మేళనం విజయవంతంపై హర్షం

ప్రజాశక్తి - సింహాద్రిపురం

రామలింగారెడ్డి

రెడ్ల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి రాష్ట్ర రెడ్డి కమ్యూనిటీ డెవలప్ మెంట్ సొసైటీ (ఆర్‌సిడిఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ ఒంటెద్దు రామలింగారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆ మేరకు సోమవారం ఆయన మాట్లాడుతూ ఆదివారం పులివెందులలో నిర్వహించిన రెడ్ల ఆత్మీయ సమ్మేళనం విజయవంతమైందన్నారు. ఆర్‌సిడిఎస్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో ప్రతి రెడ్డి పిల్లలకు విద్యతోపాటు ఉద్యోగ, ఆర్థికంగా ఆదుకునేందుకు కొంత మంది ప్రముఖులు ముందుకు రావడం ఎంతో అభినందనీయమన్నారు. రెడ్డి సామాజిక వర్గంలో ఉన్నతస్థాయిలో ఉన్నారని, వీరు ఇబ్బందులు పడుతున్న వారిని గుర్తించి వారిని అన్ని విధాలా ఆదుకునేందుకు ఆర్‌సిడిఎస్ కృషి చేస్తుందన్నారు. రెడ్డి సామాజిక వర్గంలో అనేకమంది వ్యవసాయ రంగంలో స్థిరపడ్డారని తెలిపారు. వారు ఆర్థికంగా ఎదిగేందుకు నాణ్యమైన ఎరువులు, క్రిమిసంహారక మందులు సరసమైన ధరలకు అందించేందుకు ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. కార్యక్రమం త్వరలోనే అమలు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

సర్వేను తనిఖీ చేస్తున్న ప్రత్యేకాధికారి నాగలింగాచారి

జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే వేగవంతం చేయండి

ప్రజాశక్తి - సింహాద్రిపురం

జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే సర్వేను వేగవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి నాగలింగాచారి, ఎంపిడిఒ కృష్ణమూర్తి ఆదేశించారు. సోమవారం మండలంలోని గురిజాలలో జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నాగలింగాచారి మాట్లాడుతూ సర్వే త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మండలం వెనుకబడి ఉందన్నారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది అప్రమత్తం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎఎస్ఎం రమాదేవి, సిహెచ్ఒ లీల పాల్గొన్నారు.

రైతు కుటుంబానికి తులసిరెడ్డి పరామర్శ

చక్రాయపేట: మండలంలోని ఎర్రగుడి పంచాయతీ ముద్దప్పగారిపల్లె గ్రామానికి చెందిన మూలారెడ్డి రామచంద్రారెడ్డి (58) అనే రైతు సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న పిసిసి మీడియా చైర్మన్ నర్రెడ్డి తులసిరెడ్డి అక్కడికి చేరుకుని రైతు మృతికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. రామచంద్రారెడ్డి కుటుంబానికి ప్రభుత్వం ఆర్థికసాయం చేయాలని ఆయన విలేకరుల సమావేశంలో కోరారు. నివాళులర్పించిన వారిలో ధ్రువకుమార్‌రెడ్డి, అమర్నాథ్‌రెడ్డి, ఉత్తన్న, వినయ్, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీల్లో గుడిపాడు విద్యార్థికి మొదటి స్థానం

ప్రజాశక్తి - దువ్వూరు

మండల పరిధిలోని గుడిపాడు గ్రామానికి చెందిన వరికూటి వెంకటకవిత ఈ నెల 23,24వ తేదీల్లో విజయవాడ చంద్రమౌళి పాలెం జడ్పీ హైస్కూల్లో గ్రాప్లింగ్, రెజ్లింగ్ పోటీల్లో రాష్ట్రస్థాయిలో మొదటిస్థానం కైవసం చేసుకుంది. 13 జిల్లాలకు చెందిన విద్యార్థులు ఈ పోటీలో పాల్గొన్నారు. తన కూతురు వెంకటకవిత గోల్డ్‌మెడల్ సాధించడంతో చాలా ఆనందంగా ఉందని గుడిపాడు గ్రామానికి చెందిన వెంకట శ్రీనివాసులరెడ్డి తెలిపారు.

గోల్డ్ మెడల్, ప్రశంసాపత్రం అందుకుంటున్న వెంకటకవిత

సిమెంట్ రోడ్లకు నోచని కాలనీలు

ప్రజాశక్తి - చాపాడు

మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు పరిధిలోకి వచ్చే జోసఫ్‌పేట, శాంతినగర్ కాలనీలలో సిమెంటు రోడ్లు కూడా ఏర్పాటు చేయలేని పరిస్థితిలో పాలకులు, అధికారులు కొనసాగుతున్నారు. ఆ రెండు కాలనీలలో పూర్తిగా ఎస్సీ సామాజిక వర్గానికి చెందినవారున్నారు. బద్వేల్ రోడ్డులోని ఈ కాలనీలు కొండపేట కాలువ వెంబడి ఉన్నాయి. ఈ కాలనీలలో సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేయకపోవడంతో వర్షాకాలంలో ప్రజలు నానా అవస్థలు పడాల్సిన వస్తోంది. మున్సిపాలిటీ ఏర్పడి 9 సంవత్సరాలు కావస్తున్నా, నేటికీ సిమెంటు రోడ్లు వేయలేదని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇంటి పన్ను, నీటి పన్నులు మాత్రం ప్రతి ఏడాది పెంచుకుంటూపోతూ ప్రజల మీద మాత్రం భారం వేస్తున్నారు. గత ప్రభుత్వంలో మైదుకూరు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రూ.9.5 కోట్లు నిధులు మంజూరు కాగా, వాటిని ఖర్చు చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమై రూ.3.5 కోట్లు మాత్రమే పనులు చేపట్టారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో సిమెంట్ రోడ్లు లేని ప్రాంతాలు డ్రైనేజీ నోచుకోని వార్డులు అనేకం ఉన్నాయి. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ప్రత్యేక నిధులు మంజూరు కాలేదు. ప్రస్తుతం కొన్ని కాలనీలలో మాత్రమే రోడ్ల నిర్మాణం చేపడుతున్నారు. 2012లో నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీకి 2014లో మొదటిసారిగా ఎన్నికలు జరిగాయి. వార్డు కౌన్సిలర్లు, చైర్మన్లు నూతన ఉత్సాహంతో వార్డులను అభివృద్ధి చేయాల్సింది పోయి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న విధంగా ఉంది. ప్రస్తుతం అధికార పార్టీ వారు ఏమాత్రం పట్టించుకోవడంలేదనే విమర్శలున్నాయి. ఈ రెండు కాలనీలలో పందులు కూడా అధికంగా సంచరిస్తూ దుర్వాసన వెదజల్లుతోంది. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు జోసఫ్‌పేట, శాంతినగర్ కాలనీలో పెండింగ్‌లో ఉన్న సిమెంట్ రోడ్లను ఏర్పాటు చేసి డ్రైనేజీ కాలువలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలాగే పందులు సంచరించకుండా జాగ్రత్తలు తీసుకుని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

జోసఫ్‌పేటలో అధ్వానంగా ఉన్న రోడ్డు

అవినాష్ కాలనీ నిర్మాణానికి భూమిపూజ

అవినాష్ కాలనీ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న రవికుమార్‌రెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

మండలంలోని నందిపల్లె పంచాయతీ పరిధిలో అవినాష్ కాలనీ నిర్మాణానికి భూమిపూజ చేశారు. తాళ్లపల్లి పంచాయతీ పరిధిలోని మిట్టపల్లి గ్రామస్తులు అందరూ గతంలో కొత్త కాలనీ నిర్మించివ్వాలని కడప ఎంపీ అవినాష్‌రెడ్డిని కోరారు. ఈ నేపథ్యంలో మిట్టపల్లె గ్రామస్తులకు ఇంటి నిర్మాణాలు చేసేందుకు స్థల సేకరణ చేసి 60 మందికి ఇంటి ప్లాట్లను కేటాయించారు. ఆ మేరకు సోమవారం మొదటి విడతగా 30 మందికి ఇంటి నిర్మాణాలు చేపట్టేందుకు జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి, మండల కన్వీనర్ చంద్ర ఓబుల్‌రెడ్డి, ఎంపిపి లక్ష్మి గాయత్రి, మాజీ సర్పంచు ప్రసాద్‌రెడ్డి భూమిపూజ చేశారు. ఇంటి నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని జడ్పీటీసీ లబ్ధిదారులను కోరారు. కాలనీకి మౌలిక సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు. కాలనీ నిర్మాణానికి ఎంపీ అవినాష్‌రెడ్డి ఎంతో కృషి చేశారని, మిట్టపల్లె ప్రజలు ఆయనకు రుణపడి ఉండాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డిఇ రవిచంద్రారెడ్డి, తహశీల్దార్ చంద్ర శేఖర్‌రెడ్డి, నందిపల్లి సర్పంచు మారం సులోచన దేవి, హౌసింగ్ ఎఇ సుకుమార్‌రెడ్డి, స్వామి వివేకానంద పాఠశాల కరస్పాండెంట్ రామాంజనేయరెడ్డి, వైసిపి నాయకుడు సోమేశ్వరరెడ్డి, అయ్యవారిపల్లి సర్పంచు రామగంగిరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, మారం శ్రీకాంత్‌రెడ్డి, కత్తులూరు విశ్వనాథ్ పాల్గొన్నారు.

హామీలను సిఎం నిలబెట్టుకోవాలి

నినాదాలు చేస్తున్న నాయకులు, మున్సిపల్ కార్మికులు

ప్రజాశక్తి - జమ్మలమడుగు

ముఖ్యమంత్రి ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విభాగంలో పనిచేస్తున్న మున్సిపల్ వర్కర్స్‌ను పర్మనెంట్ చేస్తామని ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని సిఐటియు మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు విజయ్‌కుమార్ కోరారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం జమ్మలమడుగు మున్సిపాలిటీ మస్టర్ పాయింట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం పనికితగ్గ వేతనం ఇవ్వాలన్నారు. గతంలో అనేక తీర్పుల్లో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులకు టైంస్కేల్ అమలు చేయాలని హైకోర్టు ఆదేశాలిచ్చినా నేటికి అమలుకాలేదన్నారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి శేఖర్, పట్టణ సిఐటియు దాసరి విజయ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు అనుబంధం మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శి నాగన్న, కోశాధికారి శివ, పారిశుధ్య కార్మికులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు : కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నా ఫలితంలేదని, ఇది ఇలాగే కొనసాగితే సమ్మెకైనా సిద్ధమని కార్మిక నాయకులు హెచ్చరించారు. రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ప్రొద్దుటూరు శాఖ కార్మికులు సోమవారం మూడవరోజు ధర్నా చేశారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు చంటి, సాల్మన్ మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల చివరిరోజైనా తమ సమస్యలు పరిష్కరించాలన్నారు. మున్సిపల్ కార్మికలనందరినీ పర్మినెంట్ చేయాలన్నారు. ధర్నాలో కార్మికులు ప్రమీలమ్మ, నీతమ్మ, రమాదేవి, శాంతి, రాణి, రవణమ్మ, ఎలీషా, రమేష్, దావీదు, మహేష్, థామస్, మేరీ పాల్గొన్నారు.

ప్రొద్దుటూరులో ధర్నా చేస్తున్న కార్మికులు

సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ రంగస్వామి

బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన

ప్రజాశక్తి - చాపాడు

బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మైదుకూరు మున్సిపల్ కమిషనర్ రంగస్వామి సూచించారు. సోమవారం బాల్య వివాహాల నిర్మూలనపై దేవాలయాలు, షాదీఖానాలు, చర్చిలు, కళ్యాణ మండపాల నిర్వాహకులతో ఆయన అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రంగస్వామి మాట్లాడుతూ అమ్మాయికి 18, అబ్బాయికి 21 ఏళ్లు నిండిన తర్వాతే వివాహాలకు అనుమతించాలన్నారు. అన్ని రకాల ఆధారాలు ఉంటేనే వివాహాలకు అనుమతించాలన్నారు. తక్కువ వయసులో వివాహాలు చేయడం వల్ల అనేక సమస్యలు తలెత్తుతాయన్నారు. వార్డుల్లో ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఒ శ్రీదేవి, సిబ్బంది పాల్గొన్నారు. **కలసపాడు :** మండలంలో బాల్య వివాహాలను అరికట్టాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు హరిప్రియ, రత్నకుమారి పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎస్ఎస్‌కె ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల ఆవరణంలో బాల వివాహాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్లు మాట్లాడుతూ బాలికల పట్ల తల్లిదండ్రులు ఎక్కువ ఆశలు పెట్టుకొని బాగా చదివిస్తున్నారని, విద్య పట్ల మక్కువ చూపి రానున్న కాలంలో అన్ని పోటీ పరీక్షల్లో ప్రతిభ చూపాలన్నారు. ప్రస్తుతం మారుమూల ప్రాంతాలైన కొన్ని గ్రామాలలో పదవ తరగతి పాస్ అయిన వెంటనే చట్టానికి విరుద్ధంగా వివాహాలు జరిపిస్తున్నారని, అలా చేయడం తప్పని తల్లిదండ్రులకు విద్యార్థులే సలహాలిచ్చే స్థాయి చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, మండలంలోని జిఎంఎస్‌కెలుపాల్గొన్నారు.

మహాధర్నాకు తరలిరండి

బ్రహ్మంగారిమఠం: దళితులకు సామాజిక న్యాయం కావాలని వ్యవసాయ కార్మిక సంఘం, కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఈనెల 29న విజయవాడ ధర్నాచౌక్ వద్ద చేపట్టిన మహాధర్నాను జయప్రదం చేయాలని మండల కమిటీ కోరింది. ఆ మేరకు సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం బి.మఠం మండల కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య భవన్‌లో గోడ పత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కమిటీ సభ్యులు గోవింద్ మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. కోనేరు రంగారావు భూ కమిటీ సిఫార్సులు, జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మిగులు భూములు పేదలకు పంచాలన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ఆంజనేయులు, శ్రీనివాసులు, నరసింహ, నరసింహులు పాల్గొన్నారు.

అనుచరులతో టిడిపిలో చేరిన సర్పంచు భాస్కర్‌రెడ్డి

టిడిపిలో చేరిన సర్పంచు భాస్కర్‌రెడ్డి

ప్రజాశక్తి - చాపాడు

మైదుకూరు మండలం శివపురం సర్పంచు, వైసిపి నాయకులు కొండా భాస్కర్‌రెడ్డి సోమవారం టిడిపిలో చేరారు. టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి, జిల్లా అధ్యక్షులు లింగారెడ్డి, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో చేరారు. సర్పంచు భాస్కర్‌రెడ్డితోపాటు 70మంది టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత గ్రామ పంచాయతీలను చిన్నాభిన్నం చేశారన్నారు. పంచాయతీ నిధులను దారి మళ్లించి అభివృద్ధి నిరోధకులుగా మారారన్నారు. ఎంపీ మైదుకూరు అభివృద్ధి గురించి ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రస్థాయి పదవుల్లో మైదుకూరు నియోజకవర్గానికి మొండిచేయి మిగిలిందన్నారు. రాబోయే మూడు నెలల్లో మైదుకూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఎస్. రఘురామిరెడ్డిని వీడి టిడిపిలోకి భారీగా చేరికలు ఉండబోతాయని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు భీమయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

జలదీక్ష.. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా మైదుకూరు మండలం జాండ్లవరం వద్ద ఉన్న ఎర్ర నీళ్ళ కుంట నీటిలో జిల్లా టిడిపి అధ్యక్షులు మల్లెల లింగారెడ్డి, మైదుకూరు ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్ జలదీక్ష చేపట్టారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రామచంద్ర నాయుడు, భీమయ్య, సలీమ్, సుధాకర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యానికి చీకటి రోజులు

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : ప్రజాస్వామ్యానికి చీకటి రోజులు వచ్చాయని టిడిపి రాష్ట్ర నాయకులు సిఎం సురేష్‌నాయుడు తెలిపారు. ఆధారాలు చూపించి అరెస్ట్ చేయడం ఆనవాయితీ. అయితే మన రివర్స్ ముఖ్యమంత్రి పాలనలో అరెస్టు చేసి ఆధారాలు సేకరిస్తారట అని విమర్శించారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా సురేష్ నాయుడు నేతృత్వంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష సోమవారం 11వ రోజుకు చేరింది. టిడిపి రాష్ట్ర నాయకులు సిఎం సురేష్ నాయుడు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వి.ఎస్.ముక్తియార్, మాజీ ఎంపిపి మెట్టుపల్లి ప్రభాకర్‌రెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, టిడిపి జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి కోట శ్రీదేవి, టౌన్ బ్యాంక్ డైరెక్టర్ కె.ఖలీల్ బాషా, భానుమతి, రామారెడ్డి, బాబు, రామలింగేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

\- చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా ఇన్‌ఛార్జి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు గోధిన సుబ్బమ్మ, జింక భాగ్యలక్ష్మి, జింక లక్ష్మిదేవి, సామ ఉమాదేవి, చెన్న సుబ్బలక్ష్మి, భీమరాజు సుశీల, వరద శేషమ్మ దీక్షలో కూర్చున్నారు. వీరికి మద్దతుగా మండల కన్వీనర్ బోడెల బాబుల్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జబీవుల్లా, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాస్ యాదవ్, 14వ వార్డు మస్తాన్ గోలే, మధుబాబు, దేవాంగ సాధికార కమిటీ సభ్యులు అంపావతి నాగ సుబ్బరాయుడు, నాయకులు కార్యకర్తలు, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

అధికారంలోకి రాలేమనే భయంతోనే అరెస్టులు

జమ్మలమడుగు రూరల్ : మళ్లీ అధికారంలోకి వైసిపి ప్రభుత్వం రాదేమోననే భయంతోనే చంద్రబాబును అక్రమ అరెస్టు చేశారని చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామి రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక పాతబస్టాండ్‌లో 13వ రోజు రిలే దీక్షలను భూపేష్‌రెడ్డి ప్రారంభించారు. దీక్షలో జమ్మలమడుగు పట్టణ నాయకులు కిరణ్ రాయల్, చిన్నా, నవీన్ రాయల్, జికె గైబు, దువ్వూరు మురళి కూర్చున్నారు. వీరికి జిల్లా మహిళా అధ్యక్షురాలు సుధారాణి, బద్వేల్ నాయకుడు అమర్నాథ్‌రెడ్డి సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీలు దేవగుడి నారాయణరెడ్డి, శివనాథరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, పొన్నతోట శ్రీను, పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

చంద్రబాబును వెంటనే విడుదల చేయాలి

ప్రొద్దుటూరు : అక్రమంగా అరెస్టు చేసిన చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షుడు మౌలానా ముస్తాఖ్ అహ్మద్ అన్నారు. ఖాజీలు, మౌల్వీలు, మసీదుల పేష్‌మాంమ్‌లు సోమవారం టిడిపి రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి ముక్తియార్ స్వగృహంలో సమావేశం ఏర్పాటు చేశారు. ప్రభుత్వం కళ్లు తెరిచి ప్రజాస్వామ్యయుతంగా పాలించాలని ఆయన కోరారు.

మహిళల అభ్యున్నతికి అండగా ప్రభుత్వం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పిండి వంటలను పరిశీలిస్తున్న చైర్మన్, మనోహర్‌రెడ్డి

మహిళల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికీ అండగా ఉంటుందని పురపాలక ఇన్ ఛార్జి వైయస్ మనోహర్‌రెడ్డి, పురపాలక చైర్మన్ డాక్టర్ వల్లపు వరప్రసాద్ తెలిపారు. సోమవారం పులివెందుల పురపాలక సంఘంలో ఉన్న మెప్మా ఆధ్వర్యంలో ప్రభుత్వాసు పత్రి దగ్గర చేయూత బెనిఫిసరి ఆదిలక్షుమ్మ ఆహా క్యాంటీన్‌ను వారు ప్రారంభించారు. అర్బన్ మార్కెట్‌కు సంబంధించి స్వయం సహాయక సంఘ సభ్యులు తయారు చేసిన ఉత్పత్తులను బిఎస్ఎన్ఎల్ ఎదురుగా ప్రారంభించారు. ఆర్పీలు సంఘ సభ్యులు తయారు చేసిన వస్తువులను వారు పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి మహిళ లక్షాధికారి కావాలని ముఖ్యమంత్రి జగన్ కోరుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వి.వి.నరసింహారెడ్డి, సివిల్ సప్లయ్ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్ పార్ణపల్లి కిషోర్, మెప్మా అధికారి ఎల్.గంగులయ్య, సిబ్బంది, సిఒలు పాల్గొన్నారు.

పెద్దక్క కుటుంబ సభ్యులకు పరిహారం అందిస్తున్న నాయకులు

వైఎస్ఆర్ బీమా పంపిణీ

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పట్టణ పరిధిలోని పూల అంగళ్ల వద్ద విద్యుదాఘాతంతో మరణించిన మొగసాల పెద్దక్క కుటుంబానికి సోమవారం వైఎస్ఆర్ బీమాకు సంబంధించి రూ.5,00,000 పరిహారాన్ని మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనో హర్‌రెడ్డి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల్లో పరిహారం కోసం ఎన్నో నెలలుగా ఎదురు చూసేవారని తెలిపారు. ప్రస్తుతం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పరిపాలనలో పరిహారం వారంలోపే విడుదల అవుతున్నాయని తెలిపారు. ఇది పేదలపై జగన్‌కు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, రాష్ట్ర సివిల్ సప్లైయ్ డైరెక్టర్ హాల్ గంగాధర్‌రెడ్డి, వైస్ చైర్మన్ హాఫీజ్, సంబంధిత వార్డ్ కౌన్సిలర్ బాబయ్య సలిమా, నాయకులు గూడూరు గురు ప్రసాద్, ఏర్వ వెంకట సుబ్బయ్య, సోపాల వీరా, బ్యాటరీ ప్రసాద్, రంగా పురం మధు, కౌన్సిలర్లు పార్నపల్లి కిషోర్, మల్లికా ర్జున్‌రెడ్డి, ఖాదర్ బాషా, రవి, కో-ఆప్షన్ చంద్రమౌళి, సంపత్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

లోతట్టు ప్రాంతాల పరిశీలన

ప్రజాశక్తి - వేంపల్లె

వర్షాలతో జలమయమైన లోతట్టు ప్రాంతాలైన వైఎస్ఆర్ గెస్ట్‌హౌస్ వెనుక వీధి, క్రిష్టియన్ కాలనీలను సోమవారం అధికారులు, ప్రజాప్రతినిధులు పరిశీలించారు. ఎంపీ ఆదేశాల మేరకు జడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, ఎంపిపి లక్ష్మి గాయత్రి, సర్పంచు రాచినేని శ్రీనివాసులు వర్షపు నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను పరిశీలించారు. వర్షం వస్తే చాల ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు అధికారుల వద్ద వాపోయారు. వర్షపు నీరు ఇళ్లల్లోకి వచ్చి చేరుతోందని స్థానికులు తెలిపారు. సమస్య పరిష్కారానికే వచ్చామని సర్పంచు రాచినేని శ్రీనివాసులు తెలిపారు. ప్రణాళికలు చేపట్టి త్వరితగతిన డ్రయినేజీ రోడ్డు పనులు చేపట్టాలని అధికారులను సర్పంచు కోరారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డిఇ రవిచంద్రారెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ రమేష్, మాజీ ఎంపిటిసి నాగన్న, వార్డు మెంబర్ బాబయ్య, పంచాయతీ అధికారులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL SENIOR CIVIL JUDGE, KADAPA

E.P.No. 73 / 2022

O.S.No. 26/2021

G.Guru Prasad and another.

...Petitioners/D.Hrs

Vs

1. Shaik Ghousia W/o Shaik Chand BudanSab, aged about years, Muslim, House wife.
2. Shaik Ameerun W/o Ahammed Basha, aged about years, Muslim, House wife.

Both are residents of Ammavarisala Street, Bidal Mitta Circle, Near MDO's Office, Vempalli Village & Mandal, YSR District.

...Respondents/J.Drs

NOTICE OF PUBLICATION AGAINST THE RESPONDENT No. 1/JDr.No.1 TO APPEAR BEFORE THE COURT

The above EP is filed against you for getting the EP Schedule property registered in pursuance of the decree dated 15.11.2021 passed against you. The Hon'ble court ordered to take publication against you as the summons were returned with an endorsement that you left the village without any instructions and hence you are hereby called upon to be present before the Hon'ble court on 06.11.2023 at 10.30 A.M, either personally or through your advocate to give an explanation in the above EP failing which in your absence the above case will be proceeded with.

//By order//

K.S.SUDARSHAN REDDY

Advocate, KADAPA.

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL SENIOR CIVIL JUDGE, KADAPA

E.A.No: 11 / 2023

E.P. No. 73 / 2022

O.S.No.26/2021

G.Guru Prasad and another. **...Petitioners/D.Hrs**

Vs

1. Shaik Ghousia W/o Shaik Chand Budan Sab, aged about years, Muslim, House wife.
2. Shaik Ameerun W/o Ahammed Basha, aged about years, Muslim, House wife.

Both are residents of Ammavarisala Street, Bidal Mitta Circle, Near MDO's Office, Vempalli Village & Mandal, YSR District.

...Respondents/J.Drs

NOTICE OF PUBLICATION AGAINST THE RESPONDENT No. 1 /JDr. No.1 TO APPEAR BEFORE THE COURT

The above EA is filed against you for amendment of the EP Schedule property registered in accordance with the decree dated 15.11.2021 passed against you. The Hon'ble court ordered to take publication against you as the summons were returned with an endorsement that you left the village without any instructions and hence you are hereby called upon to be present before the Hon'ble court on 06.11.2023 at 10.30 AM, either personally or through your advocate to give an explanation in the above EP failing which in your absence the above case will be proceeded with.

//By order//

K.S.SUDARSHAN REDDY

Advocate, KADAPA.

మహారాజశ్రీ ఆళ్లగడ్డ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No.186/2021

బి.హరిక్రిష్ణ ...వాది

V/S

జి.వెంకట సురేష్ కుమార్. ...ప్రతివాది

ప్రతివాది అడ్రస్

గూడూరు వెంకట సురేష్ కుమార్
S/o. సుబ్బారావు,
ప్రొ॥సురేష్ జీవెల్ ప్యాలెస్,
H.No.3-314,
శిర్డీసాయి రెసిడెన్సి గౌతమ్ స్కూల్ ఎదురుగా,
Y.M.R కాలని, పొద్దుటూరు టౌన్,
కడప జిల్లా.

పై నెంబరు దావాలో వాది బాకీ రాగోరి ప్రతివాదిపై దావా దాఖలు చేయ్యగా కోర్టు వారు ప్రతివాదికి సమన్లు ఎన్నిసార్లు పంపిననూ మీ నుండి ఎటువంటి జవాబు లేనందున పై కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా మీ హాజరుకై 04-10-2023 వ తేదీన ఉదయం 10:30 గంటలకు మీరు గానీ, మీ తరపున న్యాయవాది గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచుకోగలరు. లేని యెడల మీ పరోక్షములో పై దావాను తీర్మానముజరుగునని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా :04-10-2023

ఇట్లు
పి.యస్.మహబూబ్ బాషా,
వాది తరపున అడ్వకేట్,
చాగలమర్రి - పోస్ట్,
నంద్యాల - జిల్లా.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT KADAPA

E.P.No. 66 / 2021

O.S.No. 326/2007

Manasa Lakshmi Devi, Wife of Manasa Subbarayudu Hindu, aged about 60 years, House wife, residing at Door No.2 / 928, Sri Hari RAo Street, Nagarajupet, Kadapa City, now residing at Balaji Nagar, Kadapa City.

...Petitioner / DHR/ Plaintiff

Vs

R-1. Naruboina Sankaramma, W/o. Late naruboina Kondaiah, Hindu, aged about 64 years, at Post Box No.222/2, Kuwait, Now at present residing at Kadapa.
R-3. Naruboina Santhamma, D/o. Late Naruboina Kondaiah, Hindu,aged about 36years, Housewife,
R-4. Naruboina Parvathi, D/o. Late Naruboina Kondaiah, Hindu,aged about 34years, Housewife,
R-5. Naruboina Shoba, D/o. Late Naruboina Kondaiah, Hindu,aged about 33years, Housewife,
Respondents No.1,3 to5 are residing at Door No. l/1737, Subba Reddy Quarters, Poosala Street, Yerramukkapalli Area, Kadapa City.

...Respondents/JDR/Defendants

NOTICE TO RESPONDENTS No. l, 3 to 5/ JDR No. l, 3 to 5

పై తెలిపిన Petitioner, Respondents No.1,3 to 5 మరియు ఇంకొకరిపైన Execution Petition దాఖలు చేసి యున్నారు.సదరు Execution Petition i.e., E.P.No.66/2021 నందు మీ హాజరగుటకుగాను 12.10.2023వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున 12.10.2023వ తేదీన పై తెలిపిన రాజశ్రీ కోర్టువారి యెదుట ఉదయం 10.30 గం॥లకు మీరు స్వయముగా గాని, లేదా వకీలు ద్వారా గాని హాజరై మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల తెలుపుకోవలెను.లేనంతట మీ పరోక్షమున కేసు తీర్మానించబడును.

//By the Order of the Hon'ble Court//

ఎస్.లలిత

అడ్వకేట్, కడప.